# విశ్వనాథం

శ్రీ వెలుసలి సత్యనారాయణదేవరాజుగారు

విశ్వనాథం ఆవూరి అల్లరిజట్టులో మొనగాడు. ఏదైనా క్రొత్త అనర్థంచేదామని అతనికి బుద్ధిపుట్టింది. తెరచాపకొయ్య చెయ్యడానికి పనికొచ్చేలాంటి పెద్ద దూలం ఒకటి ఆవూరి ఏటిగట్టు బురదలోపడిఉంది. తాను, తన అనుచరులు ఆదూలాన్ని సాయంపట్టి ఏట్లోకి తోసేద్దామని నిశ్చయించాడు. ఆ దూలం సొంతగాడికి కోపమూ, ఆశ్చర్యమూ, కలిగినప్పుడు ఆతమాషాని వాళ్లంతా అనుభవిద్దామనుకున్నారు. సరే అంటే సరే అన్నాడు ప్రతివాడున్నూ. కర్తవ్యనిర్దేశానికి అంతా ఏకగ్రీవంగా ఒప్పుకున్నారు.

దూలాన్ని ఏట్లోకి తోసేయడానికి సరిగా ముందు విశ్వనాధం తమ్ముడు తచ్చాడుతూవచ్చి మాటామంతీ లేకుండా వాళ్లందరి ఎదురుగా ఆదూలంమీద కూర్చున్నాడు. ఆతుంటర్లు ఓ క్షణం దిగ్భ్రమచెందారు. అందులో ఓ కుర్రాడు విశ్వనాధం తమ్ముణ్ణి కొంచం పిరికిగాగెంటి దూలం మీంచిలేవమన్నాడు. కాని తనకేమీ సంబంధం లేనట్టుగా అతడు దానిమీదనుంచి కదల్లేదు. ఆటలయొక్క నిరర్థకత్వాన్ని గురించి ఆలోచించే బాలవేదాంతిలాగ కనపడ్డాడు విశ్వనాధం తమ్ముడు. విశ్వనాధానికి వళ్లు తెలియని కోపంవచ్చింది. "ఈ నిముషంలో నువ్వు క్రిందికి దిగి పోకపోతే నీడొక్క బద్దల్చేస్తాను" అన్నాడు తమ్ముణ్ణి ఉద్దేశించి.

బాగా సర్దుకు కూర్చోడానికి మాత్రం కొంచం కదిలాడు తమ్ముడు. లోకులముందర తనరాజఠీవి కాపాడుకోవాలంటే తను అన్నమాట ప్రకారం తమ్ముణ్ణి తన్నడంతప్ప అన్యమార్గం ఏమీలేదు విశ్వనాధానికి. కాని ఈలాంటి క్లిష్ట పరిస్థితులలో అధైర్యపడ్డాడు. అయితేం తమ్ముడికి చికాకు ఇబ్బంది కలిగించేటటువంటిదీ అనుచరులకు ద్విగుణీకృతమైన వినోదం కలిగేటటువంటిదీ అయిన యుక్తి ఒకటి శీఘ్రకాలంలోనే పన్నాడు. తమ్ముడి సహితంగా దుంగను దొర్లించేయమని ఆజ్ఞాపించాడు. అన్నగారు జారీచేసిన ఉత్తరువునువిన్న తమ్ముడు ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడమే ప్రధానంగా దానిమీదనుంచి లేవలేదు. ఇతర విషయాల్లో లోకం మెప్పుకోరేవాళ్లు మరచిపోయ్యేవిధంగానే ఇతనుకూడా తన చేష్టవలన కలిగే అపాయాన్ని మరచిపోయ్యాడు. మరచిపోవడమే కాకుండా గుర్తించలేకపోయాడు కూడాను.

జట్టు పిల్లలంతా తమ యథాశక్తి సాయంపట్టి ఒకటి రెండు మూడు అంటూ దూలాన్ని లేవనెత్తడానికి మొదలెట్టారు. 'తోసేయ్' అనగానే దూలం పోయింది ఏట్లోకి; దాంతోబాటు తమ్ముడివేదాంతం ప్రతాపంకూడా పోయాయి.

తక్కిన కుర్రాళ్లంతా చప్పట్లుకొట్టుకుంటూ గొంతురానేటంతవరకూ నవ్వారు. తాము చేసిన ఘనకార్యానికి ఉప్పొంగిపోయారు. కాని విశ్వనాధం మాత్రం కొద్దిగా ఝడిశాడు. ముందు జరగబోయ్యేసంగతి అతనికి తెలుసును. తమ్ముడు లేచి రావడం పరసమూస్తే భూమిమీదనుంచి అంధురాలైన కర్మదేవతలాగ లేచి కోపోద్దీపితమైన మహాశక్తిలాగ కేకవేస్తూవస్తున్నాడని అక్కడున్న అందరికీ స్ఫురించింది. ఆరావడం, రావడం, విశ్వనాధంమీద పడి తనకసితీరా అతన్నితన్ని, కొట్టి ఉడుకుమొత్తనంగా అతని వళ్లంతారక్కి ఏడుస్తూ ఇంటికెళ్లాడు తమ్ముడు. ఇంతటితో ప్రథమాంకంముగిసి తెరపడింది.

విశ్వనాధం ముఖం తుడుచుకొని ఏటిగట్టు బురదలో అణిగిపోయిన ఓ చిన్నపడవ అంచున గడ్డిపరక నములుస్తూ కూర్చున్నాడు. పడవ ఒకటిరేవులోకి వచ్చింది. నడిప్రాయంలోఉన్న ఒకాయన ఒడ్డుమీదకు దిగాడు. ఆయన తలవెండ్రుకలు నెరిసాయి కాని

మీసాలు నల్లగానే ఉన్నాయి; మీసాలకన్న తల వెంట్రుకలు ముందొచ్చాయనే భావం స్ఫురింపజేస్తూ. నిర్వ్యాపారంగా కూర్చున్న కుర్రాణ్ణిజూచి ఫలానా వారుండేదెక్కడ అని ప్రశ్నించాడు. "అదుగో అక్కడ" అన్నాడు విశ్వనాథం. కాని ఎక్కడ చూపించాడో కనుక్కోడం అసాధ్యం. 'ఎక్కడ'? అని మళ్లీ ప్రశ్నించాడు ఆ అపరిచితుడు.

అరుగుమీదనే కూర్చొని కాళ్లు ముందుకీ వెనక్కీ ఊగిసలాడించుకుంటూ "అక్కడవెళ్లి కనుక్కో" అన్నాడు విశ్వనాథం గడ్డిపరకనములుస్తూ.

ఇంతలో ఇంటిదగ్గర్నుంచి వాళ్ల సేవకుడు అక్కడ కొచ్చి విశ్వనాథాన్ని వాళ్లమ్మ పిలుస్తోందని చెప్పాడు. అక్కడనుంచి కదలడానికి విశ్వనాథం నిరాకరించాడు. కాని కాలవైపరీత్యాన్నిబట్టి రాజే కింకరుడు, కింకరుడే రాజయ్యారు. కాళ్లూ వేళ్లా తన్నుకుంటూ నిస్పృహచెందిన హృదయజనిత క్రోధం తోటి పెనగులాడే విశ్వనాథాన్ని మొరటుగా ఇంట్లోకి మోసుకుపోయ్యాడు సేవకుడు.

ఇంట్లోకి రాగానే విశ్వనాథాన్ని వాళ్లమ్మ చూసింది.

"ఏమిరా—తమ్ముణ్ణి మళ్లీ కొడుతున్నావా?" అని కోపంగా అడిగింది.

"లేదు—నేకొట్టందే—ఎవరు చెప్పారునీకు?" అని ఆగ్రహంగా అన్నాడు విశ్వనాథం.

"అబద్ధాలు చెప్పకు—నువ్వేకొట్టావు" అని గద్దించింది వాళ్లమ్మ. "నేనేమీ అబద్ధాలు చెప్పడంలేదు-కావలిస్తే వాణ్ణడుగు." అన్నాడు విశ్వనాథం ఉన్నట్టుండి.

తాను గతంలో చెప్పినదానికి భిన్నంగా చెప్పడ పుద్దేశ్యం లేకపోవడంచేత "నిజమేనే - అమ్మా - అన్నయ్యా నన్నుకొట్టాడు" అన్నాడు తమ్ముడు. ఎంత ఓర్చుకుందామనుకున్నా ఇంక ఓర్చుకోలేక పోయ్యాడు విశ్వనాథం. అప్పటికే అతనిలో ఓ నా మావశిష్టమయ్యింది. ఈ దురన్యాయాన్ని భరించ పోయాడు. అబద్ధాలు చెప్పిందానికి నీకీమా| ప్రాయశ్చిత్తం కావాలంటూ తమ్ముణ్ణి చితకబ చాడు.

తక్షణం తమ్ముణ్ణి వెనకేసుకొనివచ్చి అవత గెంటి రెండులెంపలకాయలు కొట్టింది వాళ్ల అప్పుడు విశ్వనాథం వాళ్లమ్మను ఓ ప్రక్క తోశాడు. "ఓరి దుష్టుడా — రోమ్ము పాలం రొమ్ముగుద్దుతావా?—తల్లినే కొడతావుగా ద్రోహి అని గద్దించింది వాళ్లమ్మ.

సరిగా ఆసమయానికి ఇంకొకటి అపరిచిత అక్కడకు వచ్చాడు. "సంగతేమిటి" అని ప్రశ్ చాడు ఆ వచ్చినాయన. విశ్వనాథం నిలువునా నీర పోయాడు. పిరికితనం, సిగ్గూ, రెండూ పక్క ఆవరించాయతన్ని.

కాని వాళ్లమ్మ ఒకడుగు వెనక్కుతగ్గి వచ్చిన ఆ చితుణ్ణి చూచింది. వెంటనే ఆమెకోపం ఆశ్చర్యం మారింది.

'ఏమన్నయ్యా! ఎక్కడనుంచి రావడం? వది పిల్లలు కులాసాగా ఉన్నారా?' అంటూ లోపలికి ఒక చేత్తో కాళ్లు కడుక్కోడానికి ఉప్పినీళ్లు, రెం చేత్తో తాగడానికి మంచినీళ్లు పట్టుకొని కా తుడుచుకోడానికి తువాలు బుజంమీద వేసుకొని అన్నగారి సమక్షంలోకి వచ్చింది.

అసలు సంగతేమిటంటే—విశ్వనాథం ఆ పెళ్లవగానే ఆమె అన్నగారు వ్యాపారరీత్యా కో వెళ్లిపోయాడు. అతను కోస్తాలో ఉండగానే వి నాథం తండ్రి చనిపోయాడు. కోస్తానుండి ఇం వచ్చినవెంటనే చెల్లెలి యోగక్షేమాల్నిగురించి వి రించాడు. సోదరి నివాసస్థలం తెలిసిన శీఘ్రకా లోనే ఆమెను చూడ్డానికి బయల్దేరాడు.

తరువాత కొన్నిరోజులు చాలా సంతోషంగా గడిచాయి. పిల్లల చదువువిషయం ఏమిటని అడిగాడు అన్నగారు.

“విశ్వనాథంతో వేగలేకుండా ఉన్నాను. వాడు తెచ్చేవన్నీ కుక్కజట్టీలే. ప్రతిరోజూ ఏదో ఒక ఉపద్రవం తెస్తూనేఉంటాడు. వట్టిసోమరి. ఏమిరా? అంటే తిరగబడతాడు. చెప్పినమాట వినడు. కాని చిన్నవాడు బంగారుతండ్రి. మంచి బుద్ధిమంతుడూ సాత్వికుడున్నూ. ఎవరిజోలికి ఎవరిశొంఠికీ వెళ్లడు. తనేమిటో తన చదువేమిటో అంతే” అని చెప్పింది చెల్లెలు.

‘అయితే విస్సిని నాతో కలకత్తాకు తీసుకొనివెళ్లి నా పిల్లల్తోబాటు చదువు చెప్పిస్తాను. నీకు ఒప్పుదలేనా?’ అన్నాడు అన్నగారు ప్రేమపూర్వకంగా.

“నా నెత్తిని పాలుపోసినట్టే” అంది చెల్లెలు.

“కలకత్తాకు రావడం నీ కిష్టమేనా?” అని మేనమామ ప్రశ్నించినపుడు విశ్వనాథం సంతోషానికి మేరలేకుండా ఉంది. “ఓ సరే మాఁవయ్యా” అని తాను స్పష్టంగా ఒప్పుకున్నట్టు అన్నాడు.

విశ్వనాథం మేనమామతోటి కలకత్తా వెడతాడనగానే వాళ్లమ్మకి నెత్తిమీదనుంచి మోయలేని బరువు దించినట్లు సంతోషపడింది. ఆమెకు విశ్వనాథంమీద మనసు విరిగిపోయింది. కాని తల్లిప్రేమ మట్టుకు ఇద్దరిమీదా సమానంగానేఉంది. అయితేం—చిన్నవాడంటే అభిమానం ఆమెకు. వాడిని ఏనదిలో తోసేస్తాడో, ఏదెబ్బలాటలో తలకాయ పగలకొడతాడో ఇంకే అపాయం వాడికి తోసుకొస్తాడో అని ప్రతిదినమూ భయపడుతూనే ఉండేది విశ్వనాథాన్ని గురించి. విశ్వనాథం మేనమామతో వెళ్లిపోవడానికి పడే తొందరచూస్తే ఆమెకు ఏమిటో ఒకవిధమయిన మనస్సంకటం కలిగింది.

ప్రయాణం నిశ్చయం అయింతరువాత “మనం ఎప్పుడు బయల్దేరడం” అని ప్రతినిముషమూ అడుగుతూండేవాడు విశ్వనాథం తన మేనమామని. అక్కడున్నంతసేపు ముళ్లకంచెలమీద నిలబడ్డట్టు ఉన్నాడు సంభ్రమముగా. రాత్రిభాగంకూడా చాలాసేపు మేలుకొనేవాడు. తనగాలము, పెద్దగాలిపటము, గోళీలూ తమ్ముడికి అచ్చంగా ఇచ్చేశాడు.

అల్లుడూ మామా కలకత్తా చేరారు. అదే ప్రథమపర్యాయం విశ్వనాథానికి తన మేనమామ భార్యను చూడడం. ఏవిధంగా సరిపెట్టుకుందామనుకొన్నా ఇంకో క్రొత్తకుర్రాణ్ణి అనవసరంగా తెచ్చిపోషించడం అనేది ఆమెకు నచ్చలేదు. తన ముగ్గురు పిల్లలతోటే కాలం సరిపోతూంది. అల్లాంటప్పుడు ఇంకో కుర్రాణ్ణి తెచ్చుకోవడం డబ్బిచ్చి తద్దినం కొనుక్కోవడం. అందులోనూ పధ్నాలుగు సంవత్సరాల పల్లెటూరికుర్రాణ్ణి తీసుకురావడం కొరివెట్టి తలగోకున్నట్టే. ముందువెనక లాలోచించి మరీ తీసుకురావలసింది. అల్లా చెయ్యకపోవడంచేత భర్తయొక్క అవివేకత్వం బయటపడిందని అనుకుంది మేనమామ భార్య.

ప్రపంచకరీత్యా ఆలోచించి చూస్తే పధ్నాలుగేండ్ల కుర్రాడంత ఉపద్రవం ఇంకేదీలేదు. వాడు ఏపనికీ ఉపయోగపడడు. సరికదా పోనీ కుటుంబానికి అలంకారమేమో అంటే అదీకాదు. వానిని గారాబంగా చూడడం అసాధ్యం. వాడు ముద్దుముద్దుగా మాట్లాడితే “ఏం, మరీ, పాపాయయిపోతున్నా” వంటారు. పెద్దవాళ్లలాగ జవాబుచెపితే ‘ఏమిటా తలవిసురు’ డంటారు. వెయ్యేల వాడేది మాట్లాడినాసరే వెగటుగా ఉంటుంది.

మేనమామ భార్యకు విశ్వనాథం అంటే ఏ మాత్రము కిట్టేదికాదు. అందుచేత అతన్ని ఎప్పుడూ చిన్నచూపే చూసేది. ప్రతివిషయంలోనూ అతన్ని తృణీకరించేది. కనుకనే విశ్వనాథానికి ఆమెవద్ద ఉండడానికి గండమయింది. అతని హృదయంలో ఒక ఆవేదన బయల్దేరింది. అప్పె అనుగ్రహం సంపా

దించుకోడం అతనికో పెద్దసమస్య అయింది. ఆవిడ అతన్ని ఏదైనా పనిచెయ్యమంటే అతనికి ఏనుగెక్కినంత సంతోషంవచ్చి అందరికన్నా బాగా పని చెయ్యాలనే సంకల్పంతో మొదలెట్టి చివరకు పాడు చేసేవాడు. అప్పుడు ఆమె నాలుగు చివాట్లుచేసి “చాల్లే మొద్దుపీనుగా. ఇంక చదువుకో, వెళ్లు” అనేది.

మేనమామ భార్యంటే గడగడలాడిపోతున్నాడు విశ్వనాథం. ఆమె సమక్షంలో స్వేచ్ఛగా ఉచ్ఛ్వాసనిశ్వాసాలు సలపడానికికూడా జంకేవాడు. ఆమెమాత్రం అతన్ని చాలా నిర్లక్ష్యంగాను, తన ఇంటి బానిసలాగా చూసేది. ఆమె అతనితో ఎప్పుడు మాట్లాడినా సాధికారంగానే మాట్లాడేది.

ఒక్కసారి ఊరిబయటకువెళ్లి స్వేచ్ఛగా విహరిద్దామని ఉండేది విశ్వనాథానికి. కాని ఊరిబయటంటే ఎక్కడికి? ఎక్కడచూచినా ఇండ్లే. ఎక్కడ చూచినా జనం. ఇసుకవేస్తే రాలకుండా తిరుగుతున్నారు.

తను విడిచివచ్చిన గ్రామం, ఆ గ్రామంలో ఉన్న వాళ్ల ఇళ్లు, ప్రతిదినమూ తాను గాలిపటం ఎగరేసుకుంటూ ఆడుకునే పచ్చికబయళ్లు, తాను ఆడుకుంటూ పాడుకుంటూ త్రిమ్మరిన ఏటిగట్లు, తన జట్టుపిల్లలతో తన ఇష్టంవచ్చినప్పుడల్లా వెళ్లి ఈతలాడిన పిల్లకాలువ అన్నీ ప్రతిరాత్రికలలో కనపడేవి విశ్వనాథానికి. ఏఅల్లరి పిల్లలసమూహానికి తాను నిరంకుశనాయకుడో ఆ జట్టుపిల్లలందరూ ఒక్కసారి జ్ఞాపకానికొచ్చారు. తనంటే దురభిప్రాయంగల తల్లి, తనమీద కఠినంగా శాసించే తల్లి ప్రతిదినమూ తలపుకొచ్చేది.

జంతుజాలానికి స్వభావసిద్ధమైన ఒకవిధమైన ప్రేమ, తాను ప్రేమించిన వ్యక్తిసమక్షములో ఉండాలనే కోరిక, పరోక్షంలో ఉండేటప్పుడు కలిగే భావగర్భితమైన ఆపేక్ష, అసలు సంధ్యవేళ దూడ తల్లికోరకు అరిచే అరుపులోని అవ్యక్తమైన ప్రేమ, తన తల్లిమీద హృదయాంతరాళాల్లో పుట్టి, చిక్కి శల్యమై వికృతాకారంతో ఉన్న విశ్వనాథ పీడింపజొచ్చింది. ఇతరులెవ్వరూ కనిపెట్ట పోయారు కాని ఈ అందోళనవిశ్వనాథాన్ని పిప్పిచేసేంది.

విశ్వనాథం తన తరగతిలో అఖరుపిల్లాడు. ఉ ధ్యాయుడు ప్రశ్నడిగితే నోరు తెరుచుకొని కొట్టిన రాయిలాగ నిలబడేవాడు. చాకలి గాడిదలాగ ఉపాధ్యాయుని శిక్షంతా భరించేవా పిల్లలంతా ఆడుకోటానికి బయలుకెళ్లినప దూరాన్ని కనబడే ఇండ్లకప్పులకేసి కిటికీలో అత్యాప్యాయంగా తేరిపారి చూస్తుండేవాడు. చూసేటప్పుడు మిద్దెలమీద ఆడుకొనే పిల్లలెవళ్లే అగుపడితే, వాళ్లతోకలిసి ఆడుకోవాలనే కోరి అతని హృదయం కుంగిపోయ్యేది, ఒకరోజున ధై తెచ్చుకొని ‘మామా నే నింటి కెప్పుడు వచ్చును?” అని అడిగాడు.

“శలవులిచ్చిందాకా ఆగు” అన్నాడు మామ. కాని శలవులు దసరాకుగాని ఇవ్వరు. ద ఇంకా చాలారోజులుంది. అంతవరకూ విశ్వన అక్కడుండవలసిందే!

ఒకరోజున విశ్వనాథం తన పాఠాలపు పోగొట్టుకున్నాడు. పుస్తకాలున్నప్పుడే పాఠ వప్పగించడం అతనికి అమితకష్టంగా ఉండేది. ఇప్పుడది అసాధ్యమయింది. ప్రతిదినం ఉపా యుడు కనికరం అన్నమాటలేకుండా కొడుతున్నా విశ్వనాథాన్ని మామేనత్తకొడుకని చెప్పుకోడ కూడా సిగ్గుపడుతున్నారు మామకొడుకులు. అల్ల దుస్థితి సంభవించింది విశ్వనాథానికి. ఇతరపిల్లలక ఎక్కువగా అపహాస్యంచేసి దూషించడం లెట్టారు మామకొడుకులు. చిట్టచివరకు తన భార్యదగ్గరకువెళ్లి తను పుస్తకం పారేసుకొన్న సం చెప్పాడు.

అత్త అనూయసూచకంగా పెదవులు విరిచి “పల్లెటూరిమొద్దా! మాకు నివ్వెక్కడ దాపరి

పురా. నాసంసారం గోచీకి పెద్దా పంచెకు చిన్నాను. అల్లాంటి పరిస్థితులలో నీకు నెలకయిదేసి పుస్తకాలు కొనివ్వడానికి వుండొద్దూ?"

ఆరోజు బళ్లోంచి ఇంటికొచ్చేటప్పుడే భరించడానికి శక్యంగాని చలిజ్వరం తలకాయనొప్పి వచ్చింది. మలేరియాజ్వరమేమో అనుకున్నాడు విశ్వనాథం. ఈజ్వరంతో అత్త కుపద్రవం కలిగిస్తానేమో యని భయపడ్డాడు.

మరుసటిదినం ఉదయం విశ్వనాథం ఎక్కడా కనపడలేదు. చుట్టుప్రక్కలంతా వెదికారు కాని లాభం లేకపోయింది. ఆరాత్రంతా వర్షం బిందెలతో కురుస్తోంది. విశ్వనాథాన్ని వెదకడానికి వెళ్లినవాళ్లు శుభ్రంగా తడసిపోయారు. చిట్టచివరకు, మామ పోలీసువాళ్ల సహాయం కోరాడు.

సాయింత్రానికి పోలీసువాళ్ల బండి ఒకటి మామ ఇంటిముందు నిలబడింది,అప్పటికింకా వర్షం కురుస్తోనే ఉంది. వీధులన్నీ వరదలయి పారుతున్నాయి. ఇద్దరు పోలీసువాళ్లు విశ్వనాథాని చేతులమీద తీసుకొచ్చి మామ ఎదుట పడుకోబెట్టారు. అతడు నఖశిఖపర్యంతం తడిసి ముద్దయ్యాడు. శరీరము మీదంతా బురద. కళ్లుముఖము ఉబ్బాయి. జ్వరముచేత కళ్లు చింతనిప్పుల్లాగ ఎర్రగాఉన్నాయి. అవయవాలన్నీ వణికిపోతున్నాయి. మామ విశ్వనాథాన్ని చేతులమీద ఇంట్లోకి తీసుకునిపోయాడు. 'అబ్బబ్బ ఎంతశ్రమపెట్టాడండీ ఈ మొద్దువెధవ?—వానిని వాళ్లఇంటికి ఎందుకు పంపెయ్యకూడదు?' అంది అత్త విశ్వనాథాన్ని చూడగానే.

ఈమాటలువినగానే "మామా నేనింటికే పోతున్నాను కాని వాళ్లునన్నిక్కడకు లాక్కొచ్చారు" అని వెక్కివెక్కి ఏడుస్తూఅన్నాడు విశ్వనాథం.

జ్వరం ఎక్కువయింది. ఆరాత్రిల్లా కుర్రాడు పలవరిస్తూనే ఉన్నాడు. మామ వైద్యుని తీసుకువచ్చాడు. విశ్వనాథం జ్వరముచేత ఉబ్బినకళ్లనుతెరచి ఇంటికప్పు చూశాడు. "మామా ఇంకాశలవులివ్వలేదా? నేనింటికి వెళ్లవచ్చునా?" అన్నాడు వెకిలిగా.

తనకుతెలియకుండా తన కళ్లవెంబడివచ్చే అశ్రుధారలను తుడుచుకొని జ్వరం చేత దహింపబడే అల్లుడి చెయ్యి తనచేతులలో పెట్టుకొని ఆరాత్రింతా రోగి ప్రక్కనే కూర్చున్నాడు మామ. కుర్రాడేదో గొణగడం మొదలెట్టాడు. ఆఖరికి అతను భయోద్రేక పూరితమై ధ్వనితో "అమ్మా అల్లా కొట్టకేనన్ను నిజంచెబుతున్నానే" అన్నాడు.

మరుసటిదినం విశ్వనాథానికి కొంచెంసేపు స్మృతి వచ్చింది. ఎవరికోసరమో కనిపెట్టుకున్నట్టుగా గది నాలుగువైపులా పరకాయించిచూశాడు. ఆశాభంగపీడితహృదయుడై తలగడమీదవాలాడు. ఒక్క నిట్టూర్పువిడిచి గోడవైపుకుతిరిగి పడుకున్నాడు.

మామకు విశ్వనాథంతలపులన్నీ తెలుసు. అందుచేత నే మామవంగి "విస్సీ అమ్మకోసరం కబురంపాను" అని చెవులోచెప్పాడు.

ఆరోజుగడిచింది. గద్గద స్వరంతో "కుర్రాడు సందిగ్ధావస్థలో ఉన్నాడు" అని వైద్యుడుచెప్పాడు.

విశ్వనాథానికి పేలాపన పుట్టింది. "అక్కడికి మూడునిలువులు—అక్కడికి నాలుగునిలువులు—అ—క్క—డి—కి......" నావికులు ఇలా లెఖపెట్టడం విన్నాడు ఇదివరలో విశ్వనాథం. ఇప్పుడు అతనే అగాధమైన సముద్రాన్ని కొలుస్తూన్నాడు.

మధ్యాహ్నానికి విశ్వనాథం తల్లి సుడిగాలివలెవచ్చి గదితలుపులు తోసుకొని లోపలికిజొరబడింది. వచ్చీరావడంతోటే అటూ ఇటూ దొర్లుతూ పెద్దపెట్టున ఏడవడం మొదలెట్టింది. ఆమె ఆందోళనాన్ని శాంతపరచడానికి అన్నగారు ప్రయత్నించారు గాని ఆమె రోగి ప్రక్కనఅంటిపెట్టుకుని "అయ్యో—నాయినా—విస్సీ"అంటూ ఏడవడం సాగించింది.

ఏమీ తోచక అటూఇటూ దొర్లుతువున్న విశ్వనాథం ఒక్కక్షణం కదలికలేకుండా పడుకున్నాడు. పైకీక్రిందకూ కొట్టుకుంటూన్న చేతులు అల్లాకొట్టుకోవడం మానేశాయి.

'హే'—అనిఅవ్యక్తంగా అన్నాడు.

"అయ్యో—నాయనా—విస్సీ" అంటూ తల్లి సప్తమస్థాయిని రోదనం చేస్తూవుంది.

అతినెమ్మదిగా తన తలను ఒకవైపుకు త్రిప్పి ఎవరినీచూడకుండా "అమ్మా శలవులువచ్చాయి" అన్నాడు విశ్వనాథం. (అనువాదము.)